సాక్షి
కాకినాడ
ఆదివారం । 7 । జనవరి । 2024



నిత్యాన్నదానానికి విరాళం


తొండంగి: అన్నవరం సత్యదేవుని సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్టుకు ఆచంట వెంకట సూర్యనాగేశ్వరరావు (తుని) శనివారం రూ.1,00,116 విరాళం సమర్పించారు.



బాలబాలాజీ సన్నిధిలో..

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి వారి నిత్యాన్నదానం ట్రస్టుకు తాడేపల్లి శ్రీహరిరావు (ఎన్‌టీఆర్ జిల్లా గొల్లపూడి) శనివారం రూ.50,001 విరాళం అందజేశారు.

డెల్టాలకు 11 వేల క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు శనివారం 11 వేల క్యూసెక్కుల గోదావరి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 3,150, మధ్య డెల్టాకు 2,350, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.85 అడుగులుగా నమోదైంది.

న్యూస్‌రీల్

శృంగార వల్లభుని సన్నిధికి పోటెత్తిన భక్తులు



ప్రత్యేక అలంకరణలో శృంగారవల్లభ స్వామి

పెద్దాపురం: తొలి తిరుపతిలోని స్వయంభూ శృంగార వల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం టిక్కెట్లు, అన్నదానం, కేశఖండన ద్వారా స్వామి వారికి రూ.1,58,455 ఆదాయం సమకూరిందని ఈఓ పులి నారాయణ మూర్తి తెలిపారు. భక్తులకు అన్నదానం చేశామన్నారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ఈఓ ఆధ్వర్యాన చేశారు.

ముగిసిన శిక్షణ



ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈటీసీ ప్రిన్సిపాల్ వేణుగోపాల్

సామర్లకోట: వచ్చే ఆర్థిక సంవత్సరానికి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసేందుకు స్థానిక విస్తరణ, శిక్షణ కేంద్రం(ఈటీసీ)లో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శనివారం ముగిసింది. ఇందులో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల నుంచి జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, డీఎల్‌పీఓలు, ఎంపీడీఓలు, ఈఓ పీఆర్డీలు తదితరులు పాల్గొన్నారు. జెడ్పీ, మండల పరిషత్తు, గ్రామ పంచాయతీలకు సంబంధించి అభివృద్ధి ప్రణాళికలు ఏవిధంగా తయారు చేయాలనే అంశాలపై ఈటీసీ ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇ.కృష్ణమోహన్ శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన ఈ శిక్షణ నిర్వహించారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు ఈ నెల 9, 10 తేదీల్లో ఆయా జిల్లాల్లోని పంచాయతీ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని వేణుగోపాల్ తెలిపారు. ఈ శిక్షణలో ఫ్యాకల్టీలు శ్రీదేవి, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లికి పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం కిక్కిరిసింది. ఆలయాన్ని పండ్లు, పుష్పాలతో అలంకరించగా, స్వామి వారు పూర్ణాలంకరణలో దర్శనమిచ్చారు. ఏడు శనివారాల నోము ఆచరించిన, రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఒక్కరోజే వివిధ సేవల ద్వారా ఆలయానికి రూ.28,78,900 ఆదాయం సమకూరిందని ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.

పెద్దాపురం.. జనసాగరం

- సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం
- మళ్లీ జగనే సీఎం అంటూ హోరెత్తిన నినాదాలు
- ఆలోచింపజేసిన నేతల ప్రసంగాలు



పెద్దాపురం సామాజిక సాధికార బస్సు యాత్ర, సభకు పోటెత్తిన జనంలో ఓ భాగం



సభలో ప్రసంగిస్తున్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించిన వేళ.. పెద్దాపురం పట్టణం జనసాగరాన్ని తలపించింది. అట్టడుగు వర్గాల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేందుకు నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పడుతున్న తపనకు ప్రతిఫలమా అన్నట్టు.. ఈ యాత్ర, సభకు ఆయా వర్గాలతో పాటు ఆయన అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆధ్వర్యాన జరిగిన ఈ బస్సు యాత్రకు నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల నుంచి వైఎస్సార్ సీపీ జెండాలతో జనం తరలి వచ్చారు. దీంతో పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లో అటు జగ్గంపేట.. ఇటు కాకినాడ రోడ్లు కిక్కిరిసిపోయాయి. సభ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకూ ప్రజలు కదలకుండా ప్రజాప్రతినిధుల ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు. ఈ సభలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ జూపూడి ప్రభాకరరావు సీఎం జగన్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం చేపడుతున్న సంక్షేమాన్ని గణాంకాలతో సహా వివరించడం ఆకట్టుకుంది. చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి పాలన మధ్య వ్యత్యాసాన్ని సోదాహరణంగా వివరించినప్పుడు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది.

భారీ బైక్ ర్యాలీ

సాధికార బస్సు యాత్ర కోసం ప్రజాప్రతినిధులు, నాయకులు తొలుత పెద్దాపురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే మున్సిపల్ సెంటర్ సందడిగా మారింది. మూడు వైపులా భారీ ముఖద్వారాలు, స్వాగత హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, జెండాలతో ఆ ప్రాంతంలో పండగ వాతావరణం కనిపించింది. అక్కడి నుంచి దవులూరి దొరబాబు వెంట రాగా మున్సిపల్ సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా బస్సు యాత్రకు ఎస్సీ, బీసీ, మైనార్టీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేరింతలు కొడుతూ, జై జగన్ నినాదాలతో ఉరకలెత్తారు. జగన్ చిత్రపటాలతో కూడిన ఫేస్‌మాస్క్‌లు, బనియన్లు ధరించి పార్టీ నేతలు, మహిళలు వైఎస్సార్ సీపీ జెండాలతో నృత్యాలు చేశారు. డప్పు వాయిద్యాలు, గారడీ నృత్యాలు, తప్పెటగుళ్లతో సందడి చేశారు. సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం కావడంతో పార్టీ నేతలు, శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.

నవ్వులు పంచిన దవులూరి పిట్టకథ

దవులూరి దొరబాబు చెప్పిన పిట్ట కథ సభలో నవ్వులు పూయించింది. ఆ కథ ఇదీ.. 'వెనకటికి ఓ అత్త దబ్బనం కనిపించకుండా పోతే అది దొరికితే దేవుడికి కేజీ స్వీటు ఇస్తానని మొక్కుకుంటుంది. ఇది తెలిసిన కోడలు పది రూపాయలు పెడితే వచ్చే దబ్బనం కోసం రూ.500 స్వీటు ఇస్తానని మొక్కుతావా? అని ప్రశ్నిస్తుంది. ముందు దబ్బనం దొరికితే దేవుడి మొక్కు గురించి తరువాత ఆలోచిస్తాను' అన్న అత్త మాదిరిగా చంద్రబాబు తీరు ఉంటుందని దొరబాబు అనడంతో సభలో ఒక్కసారిగా నవ్వులు విరిశాయి. దొరబాబుతో చేతులు పైకి ఎత్తించి, జనానికి దండం పెట్టించిన జూపూడి.. దొరబాబుకు ఓటేయమని తాను చెప్పనంటూనే, ఆయనను మీ ప్రాపర్టీగా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. మన కోసం ఎంతో చేస్తున్న జగన్‌కు మద్దతుగా మీరందరూ రెండు చేతులూ పైకెత్తి చప్పట్లు కొట్టాలని కోరగానే.. కుర్చీల్లో ఉన్న మహిళలు ఒక్కసారిగా పైకి లేచి, చప్పట్లతో మద్దతు ప్రకటించారు. దీంతో సభాప్రాంగణం హోరెత్తిపోయింది.

సింగిల్‌గా పోటీ చేయగలరా?



చంద్రబాబు రాజకీయం జీవితమంతా కుట్రలే. 40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే ఆ వ్యక్తి 175 సీట్లలో సింగిల్‌గా పోటీ చేయగలరా? చంద్రబాబును సీఎం చేయటం కోసం పవన్ జీవితమంతా కష్టపడుతూనే ఉంటాడు. జగనన్న ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచితే ఏ ఒక్క పచ్చ మీడియా చూపించలేదు. కానీ పక్క రాష్ట్రంలో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు చేస్తే సంబరపడిపోతూ ప్రచారం చేస్తున్నారు.

– నందిగం సురేష్, ఎంపీ, బాపట్ల

ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం కాదా?



ఆర్భాటాలకు పోయే మోదీ, సినీ హీరో పవన్ కల్యాణ్ కావాలా? ఎదిగేకొద్దీ నిరాడంబరంగా ఒదిగి ఉండే జగన్ కావాలా? మనమే ఆలోచించాలి. 40 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకునే వ్యక్తి ముఖ్యమంత్రి అయితేనే అసెంబ్లీకి వస్తాండంట? ఇది ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయటం కాదా? సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం ఇంగ్లిషు చదువులు చెప్పిస్తుంటే తెలుగు భాష కనుమరుగైపోతుందని చంద్రబాబు, ఇతర నాయకులు సుప్రీంకోర్టుకు వెళ్లడం చూస్తే పేదలు బాగుపడటం వారికి ఇష్టం లేదనేది అర్థమవుతోంది. పేదలు పెద్ద చదువులు చదువుకుంటే పెద్దలకు పాలేరులు ఉండరని, బడుగు బలహీన వర్గాల వారు ఉన్నత స్థానాలకు వెళ్లిపోతారనే ఇంగ్లిషు చదువులపై కుట్రలు చేశారు.

– జూపూడి ప్రభాకరరావు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్

గుర్తుండే ఒక్క పనైనా చేశారా?



గుర్తుండే ఒక్క కార్యక్రమమైనా చంద్రబాబు చేశారా? మా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చామని గర్వంగా చెప్పగలుగుతున్నాం. కానీ టీడీపీ అలా చెప్పగలదా? గత ప్రభుత్వంలో నాయకుల చుట్టూ ప్రజలు తిరిగేవాళ్లు. నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రజల చుట్టూ నాయకులు తిరిగే పరిస్థితి వచ్చింది.

– అదీప్‌రాజు, ఎమ్మెల్యే, పెందుర్తి

ప్రజల కోసం తపిస్తున్నారు



ప్రజలందరూ బాగుండాలనే తపనతో పని చేస్తున్న వ్యక్తి సీఎం జగన్. గతంలో ప్రభుత్వాలంటే ప్రజలకు నమ్మకం ఉండేది కాదు. జనాన్ని కేవలం ఓటర్ల కింద చూసేవారు. కానీ, నేడు జగనన్న రాగానే అదే ప్రజల్లో మార్పు వచ్చింది.

– వంగా గీత, ఎంపీ, కాకినాడ

మంచి మార్పు వచ్చింది



గతంలో అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ప్రజలను పట్టించుకోకుండా వదిలేశారు. అప్పట్లో ఒకసారి గెలిస్తే మళ్లీ ఐదేళ్ల వరకూ ప్రజల మొహం కూడా చూడని నాయకుల ప్రభుత్వం ఉండేది. ఇప్పుడు మంచి మార్పు వచ్చింది. ప్రజల జీవితాలు, చదువులు బాగుండాలి, మంచి వైద్యం అందాలని భావించిన ఒకే ఒక్క నేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి. ఇప్పుడు ఆయన తనయుడు సీఎం జగన్ పదడుగులు ముందుకు వేశారు.

– కురసాల కన్నబాబు, ఎమ్మెల్యే, కాకినాడ రూరల్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు

అంతా ఒకే కాలనీ



గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు అంటూ కాలనీలు ఉండేవి. సీఎంగా జగన్ వచ్చాక అందరిదీ ఒకటే కాలనీ అయ్యింది. అన్ని పథకాలూ ప్రజల వద్దకే వచ్చి అందుతున్నాయి. పథకాల అమలులో ఎవరైనా ఒక్క రూపాయి లంచం తీసుకున్నారా? ఎవరి సిఫాసులైనా ఉన్నాయా? (దీనికి లేదంటూ ప్రజలు చేతులెత్తి ప్రతిస్పందించారు)

– దవులూరి దొరబాబు, చైర్మన్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్

అహంకార వాది చంద్రబాబు

- ఓటమికి తట్టుకోలేకే అసెంబ్లీకి దూరం
- రాష్ట్రంలో నమ్మకూడని వ్యక్తికి నిలకడలేని వ్యక్తి మద్దతా?
- ఎస్సీ సెల్ చైర్మన్ జూపూడి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జూపూడి, దొరబాబు, ఎంపీ గీత

పెద్దాపురం/సామర్లకోట: రాష్ట్రంలో అధికార దాహంతో అహంకారవాదిగా మారిన వ్యక్తి టీడీపీ నేత చంద్రబాబునాయుడు అని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్, ప్రభుత్వ న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకరరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర, సభకు వచ్చిన వారు స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జూపూడి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, ముఖ్యమంత్రి అయితేనే శాసనసభలో అడుగు పెడతానన్న చంద్రబాబు మాటలు ఆయన అహంకారానికి అద్దం పడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏమాత్రం నమ్మకూడని వ్యక్తి చంద్రబాబు అని, అటువంటి వ్యక్తికి ఏ మాత్రం నిలకడ లేని పవన్ కల్యాణ్ మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ఎవరి ప్రయోజనాల కోసమో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తావా అని చంద్రబాబును నిలదీశారు. దమ్ముంటే, ఎవరి మద్దతూ లేకుండా టీడీపీ సింగిల్‌గా పోటీ చేసి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై గెలిచే సత్తా ఉందా అని ప్రశ్నించారు. తన సామాజిక వర్గాన్ని కాపాడుకుంటూ, వారి కోసమే పదవీ దాహంతో ఆరాటపడుతున్న చంద్రబాబు 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకుంటారని, ఆయన ప్రజలకు ఒరగబెట్టిందేముందని అన్నారు. నాలుగున్నరేళ్ల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనని, 40 ఏళ్ల ఇండస్ట్రీ పాలనతో బేరీజు వేసుకో అని హితవు పలికారు. చంద్రబాబు 40 ఏళ్లలో చెయ్యలేని సంక్షేమం, అభివృద్ధిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లలో చేసి చూపించారన్నారు. ఎటువంటి దళారీ వ్యవస్థా లేకుండా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా రూ.2.40 లక్షల కోట్లు అందించిందని గుర్తు చేశారు. సొంత సామాజిక వర్గానికి పెద్ద పీట వేసుకుంటున్న చంద్రబాబును బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జూపూడి అన్నారు. కాకినాడ ఎంపీ వంగా గీత, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబు మాట్లాడుతూ, అర్హతే ప్రామాణికంగా అందరికీ సంక్షేమాన్ని అందిస్తూ, ఎటువంటి వివక్షా లేకుండా ప్రజలు మెచ్చిన పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని అన్నారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. అనంతరం 24 పేజీల బ్రోచర్‌ను విశాఖ జిల్లా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజు, కాకినాడ స్మార్ట్ సిటీ చైర్మన్ అల్లి రాజుబాబుతో కలిసి జూపూడి, ఎంపీ గీత, దొరబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం నాయకులు వర్ధినీడి సుజాత, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, సామర్లకోట ఏఎంసీ చైర్మన్ మేడిశెట్టి భద్రం, జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్‌గా కూడా గెలవనీయను

- మీ పాలనంతా దోచుకో, దాచుకో తీరే
- అందుకే రెండుసార్లు చిత్తుగా ఓడారు
- యనమల సోదరులపై మంత్రి దాడిశెట్టి రాజా విమర్శ
- తునిలో పెంచిన పింఛన్ల పంపిణీ

తుని: గతంలో టీడీపీ దోచుకో, దాచుకో అనే రీతిలో పాలన సాగించిందని, అందువల్లనే గత ఎన్నికల్లో యనమల సోదరులు రెండుసార్లు చిత్తుగా ఓడారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తునిలో యనమల సోదరులను ఈసారి వార్డు మెంబర్‌గా కూడా గెలవనీయనని సవాల్ విసిరారు. తుని బ్యాంకు కాలనీలోని పురపాలక సంఘం ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి అధ్యక్షతన పెరిగిన పింఛన్లను మంత్రి రాజా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, టీడీపీ నాయకులు పేదలకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్లలో విగ్రహాల పేరిట సొమ్ములు వసూలు చేసిన సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. పద్నాలుగేళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు సంక్షేమ పథకాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మాట ఇస్తే నిలబెట్టుకునే మనసున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అటువంటి నాయకుడి ఆధ్వర్యంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. డీబీటీ ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల చెంతకు చేర్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. సీఎం జగన్‌కు మంచి చేయడమే తెలుసని, చేసిన మంచిని చూసి ఓటు వేయండని ధైర్యంగా ప్రజలను అడుగుతున్న సత్తా ఉన్న నాయకుడని అన్నారు. బాబు అండ్ కో అభూత కల్పనలు సృష్టించి, ప్రజలను మోసగించడానికి ఎన్నికలను వేదికగా చేసుకుంటున్నారని, వారిపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మంచి చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తుని పురపాలక సంఘంలో 5,678 మందికి పింఛన్లు ఇవ్వడం ఆనందంగా ఉందని మంత్రి రాజా అన్నారు. అంతకు ముందు ఆయన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కలిదిండి సత్యనారాయణరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, కమిషనర్ ప్రసాదరాజు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

ధర్మం, ధర్మసూక్ష్మం వేర్వేరు



సామవేదం షణ్ముఖశర్మ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ధర్మం, ధర్మసూక్ష్మం విభిన్న అంశాలని సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. హిందూ సమాజంలో ఆయన చేస్తున్న శ్రీరామాయణ ప్రవచనం శనివారం 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వాలి వధలోని ధర్మ సూక్ష్మాలను ఆయన వివరించారు. అందరికీ పైకి కనపడే ధర్మం వేరు, అంతర్లీనంగా ఉన్న ధర్మసూక్ష్మం వేరని, దీనిని అందరూ అవగాహన చేసుకోలేరని వాలిని ఉద్దేశించి రాముడు అన్నారన్నారు. 'నీవు శమదమాది ధర్మ లక్షణాలు కలవాడివని అనుకున్నాను. కానీ ధర్మం ముసుగు వేసుకున్న అధర్మపరుడివి. నీకు ఎటువంటి అపకారం చేయని, ఎన్నడూ అవమానించని నన్ను ఎందుకు దండిస్తున్నావు? దశరథుని వంటి మహానుభావుడి కడుపున ఎలా పుట్టావు?' అంటూ వాలి తీవ్ర స్వరంతో రాముడిని నిందిస్తాడు. ఈ సందర్భంగా వాలికి ఎందుకు దండన విధించాల్సి వచ్చిందో రాముడు స్పష్టంగా వివరించాడని సామవేదం చెప్పారు. 'నీవు నీ తమ్ముని వెళ్లగొట్టి ఆయన భార్యను చేపట్టడం ధర్మశాస్త్ర ప్రకారం తీవ్రమైన నేరం. దానికి మరణదండనే తగిన శిక్ష అని శాస్త్రం చెబుతోంది. వన్యమృగాలను వల పన్ని, గోతులు తవ్వి, చెట్టు చాటు నుంచి చంపడం తప్పు కాదు. తప్పు చేసిన వాడిని దండించకపోతే ఆ పాపం రాజుకు, రాజప్రతినిధికి తగులుతుంది. దండనకు శిక్ష విధించిన రాజు, శిక్ష అనుభవించిన అపరాధి ఉత్తమ లోకాలు పొందుతారు' అని వాలికి రాముడు చెబుతాడు. వానర న్యాయం ప్రకారం భర్త మరణించిన స్త్రీని సుగ్రీవుడు చేపట్టడం దోషం కాదని, కానీ సుగ్రీవుడు జీవించి ఉండగానే అతడి భార్యను వాలి చేపట్టడం పాపమని సామవేదం వివరించారు. 'వర్షాకాలం ముగిశాక సీతాన్వేషణ సాగించాలని సుగ్రీవునకు రాముడు చెబుతాడు. నలుదిక్కులా అశేష వానర సైన్యం కోసం పరివారాన్ని పంపిన సుగ్రీవుడు లౌకిక భోగాల్లో మునిగిపోయాడు. అతడికి లక్ష్మణుని ద్వారా రాముడు హెచ్చరిక పంపుతాడు' అని చెప్పారు. రాముడు శాంత స్వభావం కలవాడే కానీ ధర్మహాని జరుగుతూంటే కోపాన్ని తెచ్చుకుంటాడని, కోపం రావడం వేరు, తెచ్చుకోవడం వేరని సామవేదం అన్నారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

కాకినాడ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94906 18510 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.

అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన PIL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
తుని	రూ. 900/-	కాకినాడ సిటీ	రూ. 930/-
ప్రత్తిపాడు	రూ. 885/-	కాకినాడ రూరల్	రూ. 930/-
జగ్గంపేట	రూ. 885/-	పెద్దాపురం	రూ. 850/-
పిఠాపురం	రూ. 745/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

07-01-2024

కెనరా బ్యాంక్ Canara Bank

రాజమండ్రి మెయిన్ II బ్రాంచ్ (13251)
ఇన్నీస్‌పేట, రాజమండ్రి, తూర్పుగోదావరి
జిల్లా-533101. ☎ 9440905136

స్వాధీనత ప్రకటన

సెక్షన్ 13(4) (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ... [illegible] ... రూ. 13,37,53,621/- ... నోటీసు తేది 01-08-2023 ... [illegible]

... 04-01-2024 తేదిన స్వాధీనపరచుకున్నారని ... [illegible]

... బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 13,37,53,621/- ... [illegible]

స్థిరాస్తుల వివరములు:

[illegible]

తేది: 04-01-2024, ప్రదేశం: రాజమండ్రి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

తెలుగు.. మనకు వెలుగు



తెలుగు భాషా సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ



నారాయణభట్టు వేదికపై కవులకు సత్కారం

- భాషకు పూర్వవైభవం తెద్దాం
- ఇంటి నుంచే చైతన్యం తీసుకొద్దాం
- అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వక్తలు

రాజానగరం: అమ్మతో అనుబంధం.. తెలుగు భాషతో బంధం ఎన్నటికీ విడదీయలేనిది.. మాతృ భాష తియ్యదనం, తెలుగు జాతి గొప్పదనం విశిష్టమైంది.. అందుకే 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని ఏనాడో కీర్తించబడింది. అలాంటి తెలుగు, పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో దూరమవుతున్న వేళ.. అమ్మ భాష గొప్పదనాన్ని పరిరక్షించేందుకు ఎందరో శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు)ల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులుగా అంతర్జాతీయ తెలుగు మహాసభలు వైభవంగా జరుగుతున్నాయి. రాజరాజనరేంద్రుడు, ఆదికవి నన్నయ, నారాయణభట్టు పేరిట ఏర్పాటైన వేదికలపై నుంచి ఛత్తీస్‌ఘడ్, మిజోరం గవర్నర్లు విశ్వభూషణ్ హరిచందన్, కంభంపాటి హరిబాబు, విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ప్రముఖ సినీ రచయితలు విజయేంద్రప్రసాద్, తనికెళ్ల భరణి ఇలా ఎందరో ప్రముఖులు తెలుగు భాష ప్రాధాన్యాన్ని, అవసరాన్ని, ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రసంగించారు. సృష్టిలో భాషలెన్ని ఉన్నా, తెలుగుకు ఉన్న విశిష్టత, మాధుర్యం, అక్షరాల అల్లిక, పదాల పలకరింపులు మరే ఇతర భాషల్లో లేవంటూ కీర్తించారు. మాతృ భాషను మరుగున పరిచేలా ఏర్పడుతున్న ప్రస్తుత పరిస్థితులకు అందరూ కారకులేనంటూనే 'మమ్మీ, డాడీ..' అనే ఆంగ్ల పదాల పలకరింపులతో పులకరించిపోతున్న తల్లిదండ్రులు ప్రధాన కారకులనే విషయాన్ని తేటతెల్లం చేశారు. మన భాషకు పూర్వ వైభవం రావాలంటే అది తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని, తమ పిల్లలకు ఉగ్గుపాలతో పదాలను పలకడం నేర్పిన విధంగానే తెలుగు భాషను ప్రతి ఇంటా పలకాలని సూచించారు. సాహిత్యంలో ఒక ప్రత్యేకతను చూపించే తెలుగులో బాలల సాహిత్యాన్ని ప్రోత్సహించాలని ఎందరో కవులు, రచయితలు భావించారు. ఇందుకు అనువుగా పుస్తక ప్రచురణలు జరగాలని, పాఠ్యాంశాల్లోనూ మార్పులు తీసుకు రావాలన్నారు. పూర్వీకులు వాడిన విధంగా పెద్దబాల శిక్ష కూడా ఎంతో అవసరమని, అవి నేడు ఎక్కడా కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ భాష ప్రతిష్ఠ మన చేతుల్లోనే ఉందని, తమకెందుకులే అని నిశ్చేష్టులై చూస్తుంటే ప్రాచీన భాష కాలగమనంలో కనుమరుగుకాక తప్పదంటూ ఈ మహాసభలలో వేదికలపై నుంచి తెలుగు వారిని జాగృతం చేసే ప్రయత్నం చేశారు.

వెల్డింగ్ చేస్తుండగా రేగిన మంటలు

బోటు దగ్ధం, వ్యక్తి సజీవ దహనం

యానాం: నియోజకవర్గ శివారు గ్రామం దరియాలతిప్ప వద్ద గోదావరిలో శనివారం బోటు దగ్ధమైన ఘటనలో ఓ వ్యక్తి సజీవ దహనం అయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. రిలయన్స్ సంస్థ చమురు వెలికితీత కార్యకలాపాల్లో పాల్గొంటూ కాపలా ఉండే విధంగా ఆ సంస్థతో కాంట్రాక్టు పద్ధతిలో భైరవపాలేనికి చెందిన కామాడి నాగేశ్వరరావు బోటును కొంతకాలంగా నడుపుతున్నారు. ఈ బోటుపై నాగేశ్వరరావు సోదరుడు, అదే గ్రామానికి చెందిన కామాడి గంగాద్రి (40) ఉంటున్నాడు. 15 రోజులకొకసారి ఒడ్డుకు చేరుకుని నిత్యావసరాలు, డీజిల్ కొనుగోలు చేసుకుని వెళుతుంటాడు. ఈ నేపథ్యంలో శనివారం బోటు ఒడ్డుకు తీసుకువచ్చి వెల్డింగ్ పనులు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు రేగాయి. దీంతో బోటు ఇంజిన్‌లో సైతం డీజిల్ ఎక్కువగా ఉండటంతో మంటలు ఎగసిపడ్డాయి. వీటిని ఆర్పేందుకు గంగాద్రి వెళ్లడంతో ఆ మంటలు ఎగిసిపడి అతను సజీవ దహనమయ్యాడు. గంగాద్రికి ఇద్దరు సంతానం. యానాం అగ్నిమాపకదళ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకు రావడానికి ప్రయత్నించినా బోటు పూర్తిగా కాలిపోయింది. అనంతరం గంగాద్రి మృతదేహాన్ని వెలికితీసి జీజీహెచ్‌లోని మార్చురీకి తరలించారు.

అందుబాటు ధరలతో 'వైనాట్'కు మన్ననలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వినియోగదారులకు అందుబాటు ధరలతో ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు అందిస్తూ, వాటికి నిబద్ధతతో కూడిన సర్వీసును ఇస్తున్న వైనాట్ ఎలక్ట్రానిక్స్, హోమ్ అప్లయన్సెస్ ప్రజల మన్ననలు పొందుతుందని వైనాట్ ఎలక్ట్రానిక్స్ మాల్గా వైనాట్-హెవెల్స్ ఇండియా లిమిటెడ్, లాయడ్ స్టేట్ హెడ్ (ఏపీ), డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.హేమసుందర్ అన్నారు. శనివారం అల్లవరం మండలం కోడూరుపాడులో వైనాట్ షోరూమ్‌ను ఆయన ప్రారంభించారు. సేల్స్ విభాగాన్ని ఐఎఫ్‌బీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ హోమ్ అప్లయన్సెస్ విభాగం బిజినెస్ హెడ్ డీకే అరుణ్‌కుమార్ ప్రారంభించారు. హేమసుందర్ మాట్లాడుతూ సామాన్యులను దృష్టిలో ఉంచుకుని ఉభయగోదావరి జిల్లాలు, విశాఖలో 29 షోరూమ్‌లను ఏర్పాటు చేసి అన్నిరకాల గృహోపకరణాలు ఒకేచోట అందిస్తున్నామన్నారు. తక్కువ ధరలతోపాటు ప్రత్యేక ఆఫర్లు, బంపర్ డ్రాలు, విదేశీ ట్రిప్ వంటి ఎన్నో ఆఫర్లను కల్పించడం అభినందనీయమన్నారు. షోరూమ్ అధినేత జుజ్జువరపు రాయుడు మాట్లాడుతూ ప్రముఖ బ్రాండ్లైన ఎల్జీ, శామ్‌సంగ్, సోనీ, వీడియోకాన్, బ్లూస్టార్, వర్ల్‌పూల్, ఐఎఫ్‌బీ, డైకిన్ తదితర కంపెనీల ఉత్పత్తులు అందుబాటు ధరలలో ప్రత్యేక రాయితీలతో ఇస్తున్నామన్నారు. హాయర్ బ్రాంచ్ మేనేజర్ సుధీర్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ యుగంధర్, ఇతర కంపెనీల బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.



అల్లవరంలో వైనాట్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న హేమసుందర్

కారును ఢీకొన్న బైక్

ఒకరి మృతి, అపస్మారక స్థితిలో మహిళ



అపస్మారక స్థితిలో పడిపోయిన భారతి

గండేపల్లి: బైక్‌పై అతివేగంగా వచ్చి కార్లను ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందగా, ఓ మహిళ అపస్మారక స్థితికి చేరుకుంది. గండేపల్లి ఎస్సై ఎస్.రామకృష్ణ కథనం ప్రకారం.. కాకినాడకు చెందిన చింతా ఆదినారాయణ (30), భారతిలు అక్కడి నుంచి రాజమహేంద్రవరానికి శనివారం సాయంత్రం మోటారు సైకిల్‌పై బయలు దేరారు. వీరు రామేశంపేట ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల సమీపానికి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న కారును, ఆ వెనకే వస్తున్న మరో కారును ఢీకొని రోడ్డుపై పడిపోయారు. ఈ నేపథ్యంలో మోటార్ సైకిల్ వెనుకే వస్తున్న కారు వీరిని ఢీకొంది. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో ఆదినారాయణ అక్కడిక్కడే మృతి చెందగా, భారతి అపస్మారక స్థితిలోకి చేరుకుంది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రురాలిని 108 అంబులెన్స్‌లో పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆదినారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

T.S CO-OPERATIVE OILSEEDS GROWERS' FEDERATION LTD.
9th Floor, Periarema Bhavan, Basheerbagh, Hyderabad-500004 (TS).
Phone No.: 040-23235501/02, Fax No.: 040-23299350, Email: tsoilfed@gmail.com

No: TSOILFED/BM/BI-Proucts/404/2020-21 Date: 05.01.2024

TENDER NOTICE

Sealed tenders are invited from the interested parties for purchase of the following bi-products at Oil Palm Plan. Apparaopeta, Bhadradri Kothagudem District. (1) M.E.E. Oil Palm sludge powder-200 MTs Approximate Quantities in MT upto 31st March-2024. Detailed Tender document can be had from our office on payment by Cash of Rs.500 with requisition by submitting proof of GST registration on all working days during office hours from 08.01.2024 to 18.01.2024 before 02.00 pm. The completed tenders enclosing requisite EMD by Demand Draft must reach to our office on or before 3.00 pm on 18.01.2024 and the bids shall be opened at 3.30 pm on the same day and auction would be conducted. The tenders without EMD or conditional tenders are liable for rejection. Sd/- MANAGING DIRECTOR

గొల్లప్రోలు నగరపంచాయితీ కార్యాలయం

ఆర్.సి.ఎ.నెం.807/2022-24, తేది.06-01-2024

ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్టు టెండరు నోటీసు

గొల్లప్రోలు నగరపంచాయితీ SFC Balance funds రూ. 30.00 లక్షలు విలువ గల 3 పనులకు వెరసి మొత్తం రూ.30.00 లక్షలు విలువ గల 3 పనులను చేపట్టుటకు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతిన ఆన్‌లైన్ టెండర్లు పిలుచు ఈ క్రింది చూపబడిన షెడ్యూలు ననుసరించి అందుకొ టెండరు ప్రకటన జారీ చేయడమైనది.

పూర్తి వివరములు www.apeprocurement.gov.in నందు తెలుసుకోనవచ్చును.

బిడ్లు డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ప్రారంభ తేది.	09-01-2024	సమయం : 11.00 A.M. నుండి
బిడ్లు డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ ఆఖరు తేది.	20-01-2024	సమయం : 03.00 P.M. వరకు
బిడ్లు డాక్యుమెంట్లు తీసుకొనుటకు ఆఖరుతేది.	20-01-2024	సమయం : 04.00 P.M. వరకు
ప్రైస్ బిడ్లు ఓపెన్ చేయు తేది.	30-01-2024	సమయం : 11.00 A.M. లకు

కమిషనరు, గొల్లప్రోలు నగరపంచాయితీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - సహకార శాఖ

స్థిరాస్తుల బహిరంగ వేలము ప్రకటన

(ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టం-7, 1964 రూలు 52 అనుసరించి)

దిగువ చూపబడిన వివరముల ప్రకారము ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వారికి రిజిస్టరు తనఖా ఉంచబడి, బకాయిపడిన లోన్లు పనుల నిమిత్తము శ్రీ సహకార సంఘముల డిప్యూటీ రిజిస్ట్రారు, కాకినాడ వారి ఆదేశానుసారం ఈ క్రింద సమోదు చేసిన స్థిరాస్తులు బహిరంగ వేలములో అమ్మబడును అందరుమూలముగా తెలియజేయడమైనది.

నెం.	సర్వశ్రీ ఖాతాదారుని పేరు మరియు సి.పి.ఇ.నెం.	వేలం తేది. సమయం	వేలం వేయు ప్రదేశము	తనఖా ఆస్తి వివరములు
1.	శ్రీ ఎస్ వి రమణ ప్రసాద్, తండ్రి : సత్యనారాయణ సిఇపి నెం.16/2013-14	17-01-2024 ఉ॥11.00 గం.లకు	ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పక్క, సూర్యారావుపేట, రామయ్య వీధి, కాకినాడ	కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, సత్య ప్రసన్న నగర్, చలుకూరి టవర్స్, ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్1.
2.	1.శ్రీమతి సూకల సూర్యవతి, భర్త : వెంకట హనుమాన్, 2.సూకల వెంకటేష్, తండ్రి : వెంకట హనుమాన్, 3.శ్రీమతి సూకల సుజాత, తండ్రి : వెంకట హనుమాన్. సిఇపి నెం.65/2015-16	18-01-2024 ఉ॥11.00 గం.లకు	జగపతినగరం గ్రామ పంచాయితీ కార్యాలయం కిర్లంపూడి	కిర్లంపూడి మండలం, జగపతినగరం గ్రామం, 133 చ.గ.లలో నిర్మించిన డి.నెం.2-49 గల బిల్డింగ్.
3.	శ్రీ యాళ్ల వీర భద్రరావు, తండ్రి : వీర రాఘవులు సిఇపి నెం.16/2014-15	19-01-2024 ఉ॥11.00 గం.లకు	ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పక్క, సూర్యారావుపేట, రామయ్య వీధి, కాకినాడ	కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, యాళ్ల వారి వీధి, డి.నెం.32-7-16, మొత్తము 275 చ.గ.లలో 68.75 చ.గ.ల అవిభక్తపు మొదటి అంతస్తు భాగం.
4.	శ్రీమతి కోసూరి చక్ర లక్ష్మి, భర్త : (లేటు) కోసూరి వీర వెంకట రంగారావు, సిఇపి నెం.77/2022-23	20-01-2024 ఉ॥11.00 గం.లకు	ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పక్క, సూర్యారావుపేట, రామయ్య వీధి, కాకినాడ	కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, రమణయ్యపేట, డి.నెం.70-3-75/7 తో వైభవ్ రెసిడెన్సీ నందు ఫ్లాట్ నెం.బి2
5.	శ్రీమతి కోసూరి చక్ర లక్ష్మి, భర్త : (లేటు) కోసూరి వీర వెంకట రంగారావు, సిఇపి నెం.77/2022-23	20-01-2024 మ॥3.00 గం.లకు	ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పక్క, సూర్యారావుపేట, రామయ్య వీధి, కాకినాడ	సామర్లకోట మండలం, అచ్చంపేట గ్రామ పంచాయితీ, కొప్పవరం గ్రామం, పంచాయితీ లేఅవుట్ ప్లాట్ నెం.7 గల 170.50 చ.గ.ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం.
6.	శ్రీ వి.రోగి శ్రీ లక్ష్మి జానకి, భర్త : ఎస్‌వియన్ శివ రామ మూర్తి, సిఇపి నెం.16/2021-22	22-01-2024 ఉ॥11.00 గం.లకు	ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పక్క, సూర్యారావుపేట, రామయ్య వీధి, కాకినాడ	కాకినాడ రూరల్ మండలం, గంగనాపల్లి పంచాయితీ, గంగనాపల్లి గ్రామం, డి.నెం.1-267/1, సర్వే నెం.90 లో 1179 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన వైట్ హౌస్ మరియు అటాచ్డ్ టాయిలెట్స్.
7.	శ్రీమతి పాలంగి విజయలక్ష్మి, భర్త : కాటయ్య సిఇపి నెం.96/2018-19	24-01-2024 ఉ॥11.00 గం.లకు	ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పక్క, సూర్యారావుపేట, రామయ్య వీధి, కాకినాడ	కాకినాడ, చైతన్య కాలేజ్ సమీపాన, డి.నెం.69-6ఎ-19బి తో నిర్మించబడిన 130 చ.గ.ల విస్తీర్ణం గల మొదటి అంతస్తు భవనం.
8.	శ్రీ అరిమిల్లి బుల్లిరాజు, తండ్రి : రాములు సిఇపి నెం.11/2019-20	29-01-2024 ఉ॥11.00 గం.లకు	జి మేడపాడు పంచాయితీ కార్యాలయం	సామర్లకోట మండలం, మేడపాడు పంచాయితీ, మేడపాడు గ్రామం మరియు సర్వే నెం. 595/6 లో 51 సెంట్ల భూమి మరియు 316 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన వైట్ హౌస్ డి.నెం. 6-123.
9.	శ్రీ కొప్పన వెంకట రమణ, తండ్రి : కొండలరావు సిఇపి నెం.17/2020-21	30-01-2024 ఉ॥11.00 గం.లకు	పిఠాపురం మండలం మల్లాం పంచాయితీ కార్యాలయం	పిఠాపురం మండలం, మల్లాం గ్రామ పంచాయితీ, మల్లాం గ్రామం, సర్వే నెం.134/1 నందు 31 సెంట్ల భూమి (ఆర్ డి ఓ ద్వారా భూమిని ఇంటి స్థలాలుగా మార్చినారు)
10.	శ్రీ సీరం లక్ష్మి నారాయణ, తండ్రి : లక్ష్మణ మూర్తి సిఇపి నెం.24/2020-21	31-01-2024 ఉ॥11.00 గం.లకు	ఎమ్ డి ఓ కార్యాలయం పిఠాపురం	పిఠాపురం మున్సిపల్ ఏరియా, మంగాయమ్మరావు పేట, వార్డు నెం.2, డి.నెం.3-2-27బి1 గల 164 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్ భూర్తికాని భవనం.

గమనిక : ఆస్తి వేలం పాట పాడువారు సొమ్ము పాట మొత్తంలో 15% అదే రోజు కట్టవలెను. 2 లక్షలు నుండి కట్టవలసిన్న పాట అయిన వెంటనే బ్యాంక్ ద్వారా పాటదారు బ్యాంక్ ఖాతా నుండి సొసైటీ బ్యాంక్ ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేయవలసి ఉన్నది. సొసైటీ బ్యాంకు ఖాతాల వివరములు ఆఫీసు నందు పొందవలెను.

ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు దినములలో పనివేళల యందు సేల్ ఆఫీసర్ లేదా ఇన్‌ఛార్జి (డిపిఓ) సెల్ నెం. 93948 45965, ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ, డో.నెం.13-4-13, రామయ్య వీధి, సూర్యారావుపేట, కాకినాడ వారిని సంప్రదించవచ్చును.

తే.07-01-2024
కాకినాడ

సం/-బి.ఎల్.వి.పి.సూకరాజు, అసిస్టెంట్ రిజిస్ట్రార్/సేల్ ఆఫీసర్, సెల్ : 8639297322
ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (లి), రి.నెం.8979, సూర్యారావుపేట, కాకినాడ